## భార్య హత్యకేసులో భర్తకు జీవితఖైదు

### తీర్పు వెల్లడించిన రంగారెడ్డి జిల్లా కోర్టు

రంగారెడ్డి జిల్లా కోర్టులు, మే15(నమస్తే తెలంగాణ): భార్యను హత్య చేసిన నిందితుడు భూక్య సందీప్ కుమార్(35)కు జీవిత ఖైదు విధిస్తూ రంగారెడ్డి జిల్లా 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి వై.జయప్రసాద్ తీర్పునిచ్చారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వొద్యారపు రవికుమార్ కథనం ప్రకారం.. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలానికి చెందిన భూక్య రాణికి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలానికి చెందిన సందీప్‌తో వివాహం జరిగింది. అనంతరం బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చిన ఈ దంపతులు వనస్థలిపురంలోని సాహెబ్‌నగర్‌లో ఉన్నారు. మద్యానికి బానిసైన సందీప్ భార్యను అనుమానిస్తూ నిత్యం శారీరకంగా, మానసికంగా వేధించాడు. 2018, ఫిబ్రవరి 28న మద్యం మత్తులో గొడవపడిన సందీప్.. భార్యను రోకలిబండతో కొట్టి హత్యచేశాడు. ఆ తర్వాత తన కుమారుడితో కలిసి స్వగ్రామానికి పారిపోయాడు. జరిగిన ఘటనపై మృతురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసిన అప్పటి వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

## యువకుడి దారుణ హత్య

ఎర్రగడ్డ, మే 15: నగరంలోని బోరబండ పీఎస్ పరిధిలో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. దుండగులు కత్తులతో పొడిచి హత్య చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. వనపర్తి జిల్లా, అడ్డాకుల మండలం, గౌడ్‌దయపల్లి గ్రామానికి చెందిన చుక్క చెన్నయ్య ముదిరాజ్(30) నగరానికి వచ్చి వెంకటగిరిలో ఉంటూ.. సినిమాల్లో మేకప్ ఆర్టిస్ట్‌గా పని చేస్తున్నాడు. ఇదిలా ఉండగా.. రహ్మత్‌నగర్ సమీపంలోని నిమ్స్‌మెకు చెందిన ఖాళీ ప్రదేశంలో ఉన్న చెట్ల మధ్య బుధవారం ఉదయం ఓ యువకుడి మృతదేహాన్ని చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఘటనా స్థలానికి డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీమ్‌లను రప్పించారు. ఈ హత్య మంగళవారం రాత్రి జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. లభించిన ఆధారాలతో మృతుడు చెన్నయ్య అని పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలాన్ని ఏసీపీ వెంకటరమణ, బోరబండ ఎస్‌హెచ్‌ఓ వీరశేఖర్, ఎస్సైలు నాగుల్‌మీరా, సర్దార్ జమీల్ సందర్శించి, ఆధారాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం చెన్నయ్య మృతదేహాన్ని గాంధీ దవాఖాన మార్చురీకి తరలించారు. హత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని, నిందితులను గుర్తించి పట్టుకుంటామని ఏసీపీ తెలిపారు

# మత్తు పదార్థాల అమ్మకం నిషేధం



సమావేశంలో మాట్లాడుతున్న బాలల సంక్షేమ సమితి చైర్మన్ వెంకటేశ్

వికారాబాద్, మే 15 : గ్రామాల్లో మత్తు పదార్థాల అమ్మకం నిషేధమని, బాలల సంరక్షణ బాధ్యత గ్రామాలదే అని బాలల సంక్షేమ సమితి చైర్మన్ వెంకటేశ్ అన్నారు. బుధవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో వికారాబాద్ మండల

### బాలల సంరక్షణ బాధ్యత గ్రామాలదే

పరిధిలోని సిద్దులూరు గ్రామంలో మత్తు పదార్థాల అమ్మకం, నిషేధం-బాలల సంరక్షణ బాధ్యత గ్రామానిదే అనే అంశంపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలో బడి మానేసిన పిల్లలు ఎక్కువగా ఉన్నారని, వీరంతా సోషల్ మీడియా, టెక్నాలజీ ప్రభావంతో పిల్లలు మత్తు పదార్థాలకు, మత్తు పానీయాలకు అలవాటు పడుతున్నారని, జిల్లాలో అవాంఛనీయ సంఘటనలు జరగడం బాధాకరమన్నారు . పిల్లలు వీటికి అలవాటు పడకుండా తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలన్నారు. గ్రామాల్లో షాపు యజమానులు కూడా పిల్లలకు మత్తు పానీయాలను విక్రయించరాదని సూచించారు. ఈ సందర్భంగా వికారాబాద్ ఎక్సైజ్ శాఖ అధికారి వీరాంజనేయులు మాట్లాడుతూ పిల్లలకు మత్తు పదార్థాలు విక్రయిస్తే సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. గ్రామాల్లో పిల్లలు ఎవరైనా దుర్భర పరిస్థితుల్లో కనపడితే చైల్డ్ హెల్ప్ లైన్ ద్వారా కానీ ఐసీడీఎస్ అధికారులకు గాని మాచారం ఇవ్వాలని సూచించారు. మత్తు పదార్థాలకు పిల్లలు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం అధికారి శ్రీకాంత్ , ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళావతి , సీడబ్ల్యూసీ మెంబర్ సంగమేశ్, పంచాయతీ కార్యదర్శి ప్రసన్నకుమార్, ఐసీడీస్ సోషల్ వర్కర్ వనమాల, అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఇనుప రాడ్‌తో కుక్కపై దాడి చేస్తున్న ధనుంజయ్

## కుక్కను ఉసిగొల్పారంటూ.. దాడి.. ప్రతిదాడి

### రెండు కుటుంబాల మధ్య ఘర్షణ.. ఐదుగురు నిందితుల అరెస్టు

వెంగళరావునగర్, మే 15 : పెంపుడు కుక్క విషయంలో తలెత్తిన వివాదంతో రెండు కుటుంబాలు పరస్పరం దాడులు చేసుకున్నాయి. ఈ దాడిలో ఓ కుటుంబానికి చెందిన వారు తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యాడు. కుక్కకు కూడా బలంగా దెబ్బలు తగిలాయి. ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని రహ్మత్ నగర్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రహ్మత్‌నగర్ నివాసి మధు కుటుంబం హస్కీ జాతికి చెందిన కుక్కను పెంచుకుంటున్నారు. ఈ నెల 8న పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు మధు కుటుంబ సభ్యులు ఇంటి నుంచి బయలుదేరారు. ఆ సమయంలో పెంపుడు కుక్క కూడా వీరితో పాటు బయటకు వచ్చి.. నిర్మాణంలో ఉన్న ఎదురింటి ధనుంజయ్ ఇంటి ఆవరణలోకి వెళ్లింది. కుక్కను తమపై ఉసిగొల్పారంటూ ధనంజయ్ కుటుంబ సభ్యులు గొడవకు దిగారు. ఈ గొడవపై రెండు కుటుంబాలు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనతో కోపం పెంచుకున్న ధనుంజయ్ ప్రతీకారంతో రగిలిపోయాడు. దాడి చేసేందుకు అవకాశం కోసం వేచి చూస్తున్నాడు. ఇదిలా ఉండగా.. మంగళవారం సాయంత్రం మధు సోదరుడైన శ్రీనాథ్ కుక్కను తీసుకుని వాకింగ్‌కు బయలుదేరాడు. ఇది చూసిన ధనుంజయ్ మరో నలుగురితో కలిసి వచ్చి ఇంటి గేటు వద్ద ఉన్న కుక్కను ఇనుప రాడ్లతో విచక్షణా రహితంగా కొట్టాడు. ప్రాణంలా చూసుకునే కుక్కను ధనుంజయ్ కొడుతుంటే.. శ్రీనాథ్, అతడి కుటుంబ సభ్యులు కుక్కను కాపాడే ప్రయత్నంలో అడ్డుకున్నారు. దీంతో మరింత రెచ్చిపోయిన ధనుంజయ్‌తో సహా ఐదుగురు వ్యక్తులు మూకుమ్మడిగా మధు కుటుంబీకులపై ఇనుప రాడ్లతో దాడి చేశారు. ఈ దాడిలో మధు సోదరుడు శ్రీనాథ్‌తో పాటు అతడి తల్లి రాజేశ్వరి, అతడి మరదలు స్వప్నను కూడా ఇనుప రాడ్లతో కొట్టి తీవ్రంగా గాయపర్చారు. దెబ్బలతో కుక్కతో పాటు కుటుంబ సభ్యుల పరిస్థితి కూడా విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం అందరిని దవాఖానకు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. దాడికి పాల్పడిన ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు.



పరిగి, మే 15 : పరిగి పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాలలో బుధవారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. పరిగి పట్టణంలో సుమారు పావుగంటకు పైగానే వర్షం కురిసింది. మిగతా గ్రామాల్లోనూ మోస్తరు వర్షం కురిసింది. ఈదురు గాలులతో మామిడికాయలు అక్కడక్కడ నేల రాలాయి.

## ఎంజీబీఎస్‌లో గుర్తు తెలియని మహిళ మృతి



సుల్తాన్‌బజార్,మే 15: మహాత్మాగాంధీ బస్టాండు (ఎంజీబీఎస్) లో ఓ మహిళ మృతి చెందింది. ప్రయాణికులు గమనించి ఆర్టీసీ అధికారులకు సమాచారమిచ్చారు. ఆర్టీసీ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. అఫ్జల్‌గంజ్ ఎస్ఐ జగదీశ్ కథనం ప్రకారం.. ఎంజీబీఎస్‌లోని ప్లాట్‌ఫారం నంబర్ 33 వద్దనున్న వెయిటింగ్ సీట్లో దాదాపు 40 ఏండ్ల వయసున్న గుర్తు తెలియని ఓ మహిళ చనిపోయి ఉంది. ప్రయాణికులు గమనించి ఆర్టీసీ అధికారులకు సమాచారమిచ్చారు. ఆర్టీసీ అధికారుల ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు శవ పంచనామా నిర్వహించారు. ఆమె ఆచూకీ కోసం పోలీసులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. బస్టాండులో ఉన్న ఎవరు కూడా ఆమెను గుర్తించలేదు. దీంతో మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచారు. మృతురాలు పసుపు, ఆకుపచ్చ రంగు చీర, పసుపు రంగు జాకెట్ ధరించి ఉన్నదని ఎస్ఐ తెలిపారు. మృతురాలి వివరాలు తెలిస్తే అఫ్జల్‌గంజ్ పీఎస్ లేదా 8712515489/ 8712660534 నంబర్లలో సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

## బార్ అక్రమ నిర్మాణంపై..

### వినతి పత్రాన్ని పరిష్కరించండి
### జీహెచ్ఎంసీకి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, మే 15 (నమస్తే తెలంగాణ): బంజారాహిల్స్ నివాస ప్రాంతంలో టేల్స్ ఓవర్ స్పిరిట్స్ రెస్టో బార్ అండ్ లాంజ్ చేపట్టిన అనుమతిలేని నిర్మాణాలు చేపట్టడంపై అందిన ఫిర్యాదును 3 వారాల్లోగా పరిష్కరించాలని జీహెచ్ఎంసీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. టేల్స్ ఓవర్ స్పిరిట్స్ చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చేయాలని, అక్రమ మద్యం విక్రయాలను అడ్డుకోవాలంటూ తామిచ్చిన వినతిపత్రంపై జీహెచ్ ఎంసీ చర్యలు తీసుకోవడం లేదని పేర్కొంటూ యూసుఫ్‌గూడ నివాసి కె.చంద్రశేఖర్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని జస్టిస్ టి.వినోద్ కుమార్ ఇటీవల విచారణ చేపట్టి, పైవిధంగా ఆదేశాలు జారీ చేశారు. పిటిషనర్ ఏప్రిల్ 15న ఇచ్చిన వినతి పత్రాన్ని పరిశీలించి, చట్ట ప్రకారం మూడు వారాల్లో తగిన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విచారణను జూన్ మూడో వారానికి వాయిదా వేశారు.

## వైభవంగా వీరభద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



ఆలయంలో స్వామి వారి కల్యాణోత్సవం

తాండూరు రూరల్, మే 15 : తాండూరు మండలం, వీరారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం వీరభద్రేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. రెండు రోజుల పాటు స్వామి వారి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు మండలంలోని బెల్కటూర్, వీరారెడ్డిపల్లి, రాంపూర్, సిరిగిరిపేట, అల్లాపూర్ తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేశారు. మంగళవారం ఏకరుద్రాభిషేకం నిర్వహించారు. బుధవారం ఉదయం 4.21 గంటలకు స్వామి వారి పల్లకీ సేవ నిర్వహించారు. ఉదయం 11.21 గంటలకు శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా జరిపారు. అదేవిధంగా రథోత్సవం, అగ్నిగుండ ప్రవేశాలు కూడా నిర్వహించారు. దర్శనం కోసం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తంరెడ్డి (టీచర్), విజయ్‌కుమార్, పి.పురుషోత్తంరెడ్డి, సాయిలు, రంజిత్ ఉన్నారు.

## దైవ దర్శనాలకు భజన మండలి సభ్యులు



వాహనాన్ని ప్రారంభిస్తున్న పెద్దేముల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కె.గోపాల కృష్ణ, శోభమ్మ

పెద్దేముల్, మే 15 : మండల కేంద్రానికి చెందిన పలువురు భజన మండలి సభ్యులు బుధవారం దైవదర్శనాలకు వెళ్లారు . హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో భక్త శిరియాల వీధి నాటకాన్ని విజయవంతంగా ప్రదర్శించారు. నాటకం పూర్తైన తరువాత భజన మండలి భక్తులు దైవ దర్శనాలకు వెళ్తారు. వీరికి పెద్దేముల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కె.గోపాలకృష్ణ ఓ ప్రత్యేక వాహనాన్ని వారికి ఏర్పాటు చేశారు. భజన మండలి భక్తులు శ్రీశైలం, మహానంది, తిరుపతి పుణ్య క్షేత్రాలను సందర్శించనున్నారు. బుధవారం వాహనానికి స్థానిక నాయకురాలు శోభమ్మ, గోపాలకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆగిఉన్న లారీని ఢీకొన్న బైకు.. వ్యక్తి మృతి

బొంరాస్‌పేట, మే 15 : ఆగిఉన్న లారీని బైకు ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన బొంరాస్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని భోజన్నగడ్డతండా సమీపంలో మంగళవారం రాత్రి జరిగింది. ఎస్సై అబ్దుల్ రవూఫ్ కథనం ప్రకారం.. పరిగి మండలం ఇబ్రహీంపూర్ పెద్దతండాకు చెందిన నేనావత్ బలరాం(42) మంగళవారం బొంరాస్‌పేట మండలంలోని బొట్లవాని తండాలో జరిగిన సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలకు భార్య బుజ్జిబాయితో కలిసి హాజరయ్యారు. రాత్రి భోజనం చేసిన తరువాత ఇద్దరు కలిసి బైకుపై 11 గంటల ప్రాంతంలో ఇంటికి బయలుదేరారు. మండలంలోని భోజన్నగడ్డతండా సమీపంలో హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై ఆగిఉన్న లారీని వీరు ప్రయాణిస్తున్న బైకు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను హైదరాబాద్‌లోని దవాఖానాకు తరలిస్తుండగా మార్గమధ్యలో బలరాం మృతిచెందాడు. బుజ్జిబాయికి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### నీటి గుంతలో పడి వ్యక్తి మృతి

తాండూరు రూరల్, మే 15: నీటి గుంతలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కరణ్‌కోట పోలీసు స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై విఠల్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...తాండూరు మండలం, రాంపూర్ గ్రామానికి చెందిన డప్పు రాజునాయక్ (45) గ్రామ శివారులోని ఓ నీటి గుంతలో చేపల కోసం ఉదయం 7 గంటలకు వల వేశాడు. సాయంత్రం 6 గంటల సమయంలో వేసిన వలను తీసుకుచ్చేందుకు నీటి గుంతలోకి దిగారు. నీటి గుంతలోని వలను తీసే క్రమంలో నీటిలో మునిగి ఊపిరి ఆడక మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య సావిత్రి బాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వడ దెబ్బకు వృద్ధుడి మృతి

కాచిగూడ, మే 15: వడ దెబ్బకు గుర్తు తెలియని ఓ వృద్ధుడు మృతి చెందాడు. కాచిగూడ అడ్మిన్ ఎస్సై డి.సుభాష్ కథనం ప్రకారం.. కాచిగూడ రైల్వేస్టేషన్ రోడ్డు వెంకటరమణ థియేటర్ సమీపంలో ఉన్న ఫుట్‌పాత్‌పై గుర్తు తెలియని వృద్ధుడు (65) వడ దెబ్బకు మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. మృతుడి ఒంటిపై నీలి రంగు చొక్కా, కాకి రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని, ఎత్తు 5.4 అడుగులు ఉన్నట్లు తెలిపారు. వివరాల కోసం 8712660542లో సంప్రదించాలని అడ్మిన్ ఎస్సై కోరారు.

### ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లో
## మరో నిందితుడు అరెస్టు
### టీఎస్ సీసీబీ డైరెక్టర్ వెల్లడి

హైదరాబాద్, మే 15 (నమస్తే తెలంగాణ): ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లో మరో నిందితుడు కేసర కేశవరెడ్డి అరెస్టయినట్లు బుధవారం సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ తెలిపారు. ఈ మేరకు నిందితుల నుంచి 2 ల్యాప్‌టాప్‌లు, 7 మొబైల్ ఫోన్లు, 7 సిమ్‌కార్డులు, 22 సిమ్ కార్డు వోచర్లు (సిమ్ లేకుండా), 10 బ్యాంక్ పాస్‌బుక్‌లు, చెక్‌బుక్‌లు, 19 డెబిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అయితే, ఖమ్మం జిల్లాకు చెందిన కేశవరెడ్డిని బెంగళూర్‌లో అరెస్టు చేసినట్లు టీఎస్ సీఎస్‌బీ డైరెక్టర్ పేర్కొన్నారు.

Before the Hon'ble Arbitrator /
Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.156 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS
Br.Mahabubnagar. ... Disputant
And
V. Vanaja and others ...Opponents
NOTICE
To
3. K. Mohan Goud, S/o K. Ramchandraiah Goud, aged 53 years, Occ: secondary Grade Teacher, O/o Primary school at Kamam Kunta (V), Farooq Nagar (M), Ranga Reddy (D), R/o H.No.4-129/4/B, Vijayapuri Colony, Uppal, Hyderabad.
5. T. venkat Reddy, S/o T. Narayana Reddy, aged 48 years, Occ: Secondary Grade Teacher, O/o Primary School at Uttarasipally (V), Kondurg (M), Ranga Reddy (D), R/o H.No.13-229/A/N, Officers Colony of Shadnagar (V), Farooqnagar (M), Ranga Reddy (D). ..Opponents
Claim for Recovery of Rs. 15,88,882/- (Rupees of Fifteen lakhs eighty eight thousand eight hundred eighty two only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 25-05-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

## రెండు రోజులు వర్షసూచన

సిటీబ్యూరో, మే 15 (నమస్తే తెలంగాణ): బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావం కొనసాగుతుండడంతో రాగల రెండు రోజులు గ్రేటర్‌లోని పలు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. మరో పక్క పగలు సమయంలో ఎండలు దంచికొడుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోవడంతో ఉక్కపోత సమస్య తగ్గలేదు. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 36.8డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 24.4డిగ్రీలు, గాలిలో తేమ 39శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు

## ఎంఐఎం నాయకులపై ఫిర్యాదు

కార్వాన్, మే15: హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవీ లతపై దాడికి యత్నించిన ఎంఐఎం నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ కిసాన్ మోర్చా గోల్కొండ జిల్లా అధ్యక్షుడు రావుల మాణిక్ ప్రభు, ప్రధాన కార్యదర్శి ముక్కా కృష్ణ బుధవారం గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పాతబస్తీ మొఘల్‌పురా ప్రాంతంలో వెళ్తున్న బీజేపీ అభ్యర్థి మాధవీ లత కారును అడ్డగించిన ఎంఐఎం నాయకులు యాసర్ అరాఫత్‌తో పాటు అతడి అనుచరులపై కేసులు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని పోలీసులను కోరారు. ఘటన జరిగిన సమయంలో అక్కడ డ్యూటీలో ఉన్న పోలీసులు అడ్డుకోవడంతో మాధవీ లత దాడి నుంచి తప్పించుకోగలిగిందన్నారు. ఎన్నికల నిబంధనల్లో భాగంగా 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ ఎంఐఎం నాయకులు వందల సంఖ్యలో తిరగడమేంటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.



గుడిమల్కాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా గోల్కొండ జిల్లా అధ్యక్షుడు రావుల మాణిక్ ప్రభు, ప్రధాన కార్యదర్శి ముక్కా కృష్ణ తదితరులు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పరిగి, మే 15 : పరిగి మండలం నజీరాబాద్‌లోని 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మెయింటెనెన్స్ పనుల వల్ల 16వ తేదీ గురువారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు పరిగి మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ఖాజా తెలిపారు. ఈ విషయాన్ని గమనించి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Before the Hon'ble Arbitrator /
Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.72 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS
Br.Mahabubnagar. ... Disputant
And
P. Vijaya Bhaskar Reddy and others ...Opponents
NOTICE
To
1. P. Vijay Bhaskar Reddy S/o P. Krishna Reddy, aged 41 years, Occ: Pro. Karthikeya Motors at Shabad (V &M), Rangareddy (D), R/o H.No.20-10, Mamidipally (V), Kothur (M), RangaReddy.
2. P. Bhaskar S/o P. Naghabushanam, aged 46 years, Occ: Dojer & JCB Works & Kiranam Genaral Stores at Eklashikanpet (V), Keshampet (M), Rangareddy (D), R/o H.No.3-48, Eklashikanpet (V), Keshampet (M), Rangareddy (D).
3. S. Srinivasulu S/o S.Narayana, aged 45 years, Occ: Pro. S.Srinivasulu Kiranam & General Stores, R/o H.No.5-72, Kishireddy Guda (V), Burgula (Post), Farooknagar (M), Rangareddy (D).
4. N. Shyam Prasad S/o N. Sudhakara Chary, aged 45 years, Occ: Pro. N.Shyam Prasad Gold & Silver Jewllary, Srinagar Colony at Shadnagar (V & M), Rangareddy (D), R/o H.No.13-129/4/E/2, Srinagar Colony at Shadnagar (v&M), Rangareddy (D).
5. P. Shekar S/o P. Satyanarayana, aged 44 years, Occ: Pro. Sri Sai Medical & General Store at Shadnagar (V&M), R/o Plot No.4, Keerthi Apartment, Srinagar Colony at Shadnagar (V&M), Rangareddy (D).
6. M. Badya S/o M. Thakya, aged 59 years, Occ: Head Master, O/o Primary School at Kakunoor (v), Keshampet (M), Rangar Reddy (D), R/o H.No.1-20/1, Shadnagar (V), Farooqnagar (M), Rangareddy (D). ...Opponents 1 to 6
Claim for Recovery of Rs. 1,94,482/- (Rupees of One lakh Ninety Four thousand Four hundred eighty two only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 25-05-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

### 2500 ఎకరాలే లక్ష్యంగా..
## హెచ్‌ఎండీఏ మాస్టర్ ప్లాన్

సిటీబ్యూరో, మే 15 (నమస్తే తెలంగాణ): ఒక ప్రాంతాన్ని సమగ్రంగా.. అన్ని రంగాల్లో అభివృద్ధికి కేంద్ర బిందువుగా మార్చేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) చర్యలు చేపట్టింది. ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణే లక్ష్యంగా పనిచేస్తున్న హెచ్‌ఎండీఏ ఏరియా డెవలప్‌మెంట్ మాస్టర్ ప్లాన్‌లు రూపొందించి, అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. దక్షిణ హైదరాబాద్ ప్రాంతంలో ఉన్న ఇబ్రహీం పట్నం చుట్టుపక్కల ప్రాంతాలతో కొత్త ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. ల్యాండ్ పూలింగ్ స్కీమ్ ద్వారా పట్టా భూముల రైతులతో పాటు ప్రభుత్వ అసైన్డ్ భూములు, ఇతర ప్రభుత్వ భూములతో కలిపి భారీ విస్తీర్ణంతో కూడిన ప్రాజెక్టును చేపట్టనున్నది. ఇందులో భాగంగానే ఇబ్రహీంపట్నం చెరువును కేంద్రంగా చేసుకొని.. 'ఇబ్రహీంపట్నం లేక్ ఫ్రంట్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రాజెక్టు'ను హెచ్‌ఎండీఏ మొదలు పెట్టింది. ల్యాండ్ పూలింగ్ విభాగం అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ పరిధిలోకి వచ్చే ఐదు గ్రామాలకు చెందిన రైతులతో ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరిస్తూ, భూములను సేకరించే పనిని ప్రారంభించింది.

నగరానికి సమీపంలో ఉన్న ఇబ్రహీంపట్నం ప్రాంతం ఔటర్‌రింగ్ రోడ్డుతో పాటు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి అతి దగ్గరలో ఉన్నది. ఒకవైపు నాగార్జునసాగర్ హైవే, మరోవైపు శ్రీశైలం హైవే, వీటి మధ్యలోనే రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ ఉండటంతో ఈ ప్రాంతాన్ని ఒక ప్రాజెక్టుగా చేపట్టనున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఇబ్రహీంపట్నం పెద్ద చెరువును సుందరీకరణ చేయడంతో పాటు చెరువులో బోట్ షికారుతో పాటు కాటేజీల నిర్మాణం వంటివి చేపట్టాలని నిర్ణయించింది. ఇందుకోసం గత ప్రభుత్వం రూ.11 కోట్లను సైతం కేటాయించింది. చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా చెరువు కట్టను వెడల్పు చేసి, చెరువు వైపు వాకర్ పార్కుతో పాటు పర్యాటకులను ఆకట్టుకునే విధంగా పలు కార్యక్రమాలు చేపట్టేందుకు గతంలోనే ప్రణాళికలు సిద్ధం చేశారు. అందుకు అనుగుణంగా నిధులు కూడా కేటాయించారు. అప్పటి నుంచి హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో చెరువు అభివృద్ధితో పాటు పరిసర ప్రాంతాలను కూడా అభివృద్ధి చేసేలా లేక్ ఫ్రంట్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రాజెక్టును చేపట్టారు. ఇందుకోసం ఒకేచోట 2500 ఎకరాలకు తక్కువ కాకుండా భూములను సమీకరించాలని నిర్ణయించి, ల్యాండ్ పూలింగ్ విభాగం అధికారులు ఐదు గ్రామాల పరిధిలోని రైతులతో ఇప్పటికే పలుమార్లు సమావేశమయ్యారు. రైతుల అంగీకారంతోనే భూములను సమీకరించేలా చేస్తున్నారు. పట్టా భూములు ఇచ్చే రైతులకు ఒక ఎకరానికి 1740 గజాల స్థలాన్ని అభివృద్ధి చేసిన తర్వాత ఇస్తుండగా, ప్రభుత్వ అసైన్డ్ భూములను సేకరిస్తే అందులో ఉండే రైతుకు 600 గజాల అభివృద్ధి చేసిన స్థలాన్ని కేటాయించనున్నారు. ఇబ్రహీంపట్నం చెరువు చుట్టు పక్కల సేకరించే భూము ల్లో కొంత భాగంలో ఇండ్ల నిర్మాణం కోసం వెంచర్ల ఏర్పాటు చేస్తుండగా, మరి కొంత భాగంలో ఐటీ సెక్టార్లు, ఇతర పరిశ్రమలను ఏర్పాటు చేసేలా ప్రాజెక్టును రూపొందించారు. ఈ విధంగా ఒకేచోట పరిశ్రమలు, నివాసాలు రావడంతో ఆ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెంది.. ఒక శాటిలైట్ టౌన్‌షిప్ మాదిరిగా మారేందుకు అవకాశం ఉంటుందని హెచ్‌ఎండీఏ ప్రణాళికా విభాగం అధికారి ఒకరు తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962